క్లుప్తంగా

వైభవంగా తిరువీధి



తిరువీధి నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది, భక్తులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో వెలిసిన మధుకేశ్వరుని తిరువీధి ఉత్సవం జ్యేష్ఠ బహుళ ఏకాదశి సందర్భంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఊరేగించారు. భక్తులు పార్వతీపరమేశ్వరులను దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

వైద్యరంగానికి అగ్రస్థానం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ రమాదేవి

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి అగ్రస్థానం కల్పిస్తున్నారని ఎంపీపీ కిల్లి రమాదేవి, మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో నిర్మించనున్న కిల్లి వెంకటఅప్పలనాయుడు స్మారక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఉపసర్పంచ్ పైడి నర్సింహ అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కిల్లి రామ్మోహనరావు, వీఆర్వో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు పాల్గొన్నారు.

విరాళం అందజేత



రామాలయానికి విరాళాన్ని అందజేస్తున్న మామిడి గోవిందరావు

మెళియాపుట్టి: మండలంలోని చాపర పంచాయతీ పెద్ద దేవాంగుల వీధిలో పునర్నిర్మాణం చేపడుతున్న రామాలయానికి ప్రముఖ సామాజికవేత్త మామమిడి గోవిందరావు రూ.50 వేలు విరాళం బుధవారం అందించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసి తనవంతు సహకారం అందజేశారు. గ్రామంలోని రెల్లివీధిలో జరుగుతున్న గ్రామదేవత ఉత్సవాలను సందర్శించి, ఈ కార్యక్రమానికి రూ.20 వేలు విరాళంగా అందించారు.

టిడ్కో డైరెక్టర్‌కు శుభాకాంక్షలు



గోవిందరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉద్యోగులు

బూర్జ: మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావుకు సచివాలయాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. గోవిందరావును ఆయన గృహంలో కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ టిడ్కో డైరెక్టర్ పదవి కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందిని గోవిందరావు అభినందించారు.

కొలతల ప్రకారం పనులు చేయండి

మెళియాపుట్టి: రెండుపూటలా పనులు చేయడం ద్వారా నిర్దిష్ట వేతనం లభిస్తుందని, పనులు చేసేసమయంలో సమయపాలన పాటించడం తప్పనిసరి అని, కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపీడీఓ పడాల చంద్రకుమారి అన్నారు. మండలంలోని మెళియాపుట్టి, కొసమాల గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడుతూ.. వేసవి జాగ్రత్తలు పాటిస్తూ పనులు చేయాలన్నారు. వేతనాలు అందుతున్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. రెండువారాలు తప్పితే పనిచేసిన ప్రాప్తికి వేతనాలన్నీ అందాయని వేతనదారులు తెలిపారు. 100 రోజుల పనిదినాలను పూర్తిచేయాలన్నారు. ఉదయం 7 గంటలకే పనులు ప్రారంభించాలన్నారు. రెండు పూటలా ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా హాజరు తప్పనిసరిగా పంపించాలన్నారు. ఈసీ తారా ఆదినారాయణ రెడ్డి, క్షేత్ర సహాయకులు, మేట్లు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ముగ్గురికి గాయాలు

కొత్తూరు: మండలంలోని జోగిపాడు చెరువు గట్టుపై ఈ నెల 13 తేదీ రాత్రి జరిగిన ఆటో ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్తులు, ఎస్‌ఐ గోవింద తెలిపిన వివరాల ప్రకారం.. వేసవి కాలం కావడంతో భోజనం చేసిన తరువాత విశ్రాంతి తీసుకునేందుకు చెరువు వైపు వెళ్లారు. నివగాం నుంచి నీలకంఠాపురం వెళ్తున్న ఆటో అతివేగంగా వచ్చి అక్కడ ఉన్నవారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో జోగిపాడుకు చెందిన పతివాడ గోవిందరావు, మిరబిల్లి వాసుదేవరావు, మడపాన వెంకటరమణకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే కొత్తూరు సీహెచ్‌సీకి తరలించారు. వాసుదేవరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇంటింటా సంక్షేమ ఫలాల పంట



పోలాకి: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



హిరమండలం: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

పోలాకి: అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే నాయకత్వాన్ని ఆశీర్వదించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వనవిష్ణుపురంలో 130వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బెండి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు కలగదండు తాతారావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించారు. మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, పార్టీ నాయకులు పాలిన అప్పన్న, నర్సింగయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం సాధ్యం..

హిరమండలం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. చొర్లంగిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారు. మౌలిక వసతుల కల్పన, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. అర్హులకు పథకాలు అందకపోతే వెంటనే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పారదర్శకంగా పాలన అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను దీవించాలని కోరారు. చొర్లంగి గ్రామంలోని రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, వైస్ ఎంపీపీ వంగపల్లి సావిత్రి, పార్టీ నాయకులు బి.చిన్నారావు, ఎం.రామారావు, టి.మురళీధర్, వి.బాలరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

- వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: పాదయాత్రలో ఇచ్చిన హామీలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. స్థానిక జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం జగనన్న ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. మేనిఫెస్టోను ఇప్పటికే 99 శాతం అమలు చేసి ప్రజలపై తన చిత్తశుద్ధి ఎలాంటిదో నిరూపించుకున్నారన్నారు. 10,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వాళ్ల కుటుంబాలకు భరోసా కల్పించారన్నారు. కొత్త పెన్షన్ విధానంలో ఉద్యోగికి తన ఆఖరు నెల జీతంలో సగం మొత్తం పెన్షన్‌గా నిర్ధారించి, కరువు భత్యం కూడా అదనంగా చెల్లిస్తారని, ఇది పాత పెన్షన్ విధానానికి దాదాపు సమానమన్నారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారన్నారు. చంద్రబాబు హామీలను, మేనిఫెస్టోను ప్రజలు, ఉద్యోగులు నమ్మడం లేదన్నారు. చంద్రబాబు గతంలో మాట ఇచ్చి మోసగించిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదన్నారు. పార్టీ నాయకులు అన్నెపు కృష్ణ, శ్రీనివాసరావు, రామ్మోహన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేలతో మెరుగైన సేవలు

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: స్టోరేజ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఎం.ఎల్.పురం ఆర్బీకేలో రూరల్ స్టోరేజ్ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టోరేజ్ కేంద్రంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అంబాటులో ఉంటాయన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ ప్రణాళికను రూపొందించిందన్నారు. ఏరువాకను ఆనందంతో ప్రారంభించాలని రైతులకు సూచించారు. ఖరీఫ్‌నకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ యంత్ర సేవా పథకం ప్రారంభం

పాతపట్నం: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. పాతపట్నంలోని నీలమణి అమ్మవారి ఆలయం వద్ద వైఎస్సార్ యంత్ర సేవా పథకం–2లో భాగంగా ట్రాక్టర్లు, హార్వెస్టర్లను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఆర్బీకే పరిధిలో కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, రైతులకు ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లు వంటి వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నాలుగు ఏళ్లుగా వీటి ద్వారా రైతులు ఎంతో లబ్ధిపొందుతున్నారన్నారు. వీటి ద్వారా కూలీల కొరతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. నియోజకవర్గంలోని 38 ట్రాక్టర్లు, 5 హార్వెస్టర్లను రైతు గ్రూపులకు అందజేశామన్నారు. తక్కువ ధరకే రైతులకు ప్రభుత్వం వీటిని అందజేస్తుందన్నారు. అనంతరం అమ్మవారి ఆలయం నుంచి పెంట్రోల్ బంక్ వరకు ఎమ్మెల్యే ట్రాక్టర్ డ్రైవింగ్ చేశారు. రైతులకు వరి విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, వ్యవసాయశాఖ కొత్తూరు సహాయ సంచాలకులు బి.రాజగోపాల్, పాతపట్నం, హిరమండలం, కొత్తూరు, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట ఏఓలు బి.రవికుమార్, సంధ్యరాణి, శ్రీనివాసరావు, ధానకర్నుడు, లతశ్రీ, ఏఏఓలు శారధ, భారతి, ఏఎంసీ వైస్ చైర్మన్ తాతయ్య, వై.సూర్యం, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి



స్కూల్‌ను ప్రారంభిస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్

- ట్వింకిల్ కిడ్స్ స్కూల్‌ను ప్రారంభించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్

ఆమదాలవలస: పట్టణ శివారులోని ప్రశాంతి నగర్ వద్ద ఏర్పాటు చేసి ట్వింకిల్ కిడ్స్ స్కూల్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ (నాని) బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కాసేపు ఆటలు ఆడారు. నాణ్యమైన విద్య అందించాలన్నారు. చిన్నారుల వృద్ధికి తోడ్పడాలన్న మంచి ఆలోచనతో ఏర్పాటు చేసిన ఈ స్కూల్ బాగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ స్కూల్ యాజమాన్య ప్రతినిధి దానేటి రాధ, సిబ్బందిని అభినందించారు. పార్టీ నాయకులు డాక్టర్ ధానేటి శ్రీధర్, ఎంపీపీ తమ్మినేని శారదమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు బెండి గోవిందరావు, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో మెరిశారు

కేంద్ర ప్రభుత్వ మంగళవారం రాత్రి విడుదల చేసిన జాతీయస్థాయి నీట్ ఫలితాల్లో పలువురు విద్యార్థులు సత్తాచాటారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులతో సత్తాచాటిన విద్యార్థులను తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

– సాక్షి నెట్‌వర్క్



లోతుగెడ్డ హసిత (22,100), కొత్తూరు



నెమలిపురి రోహిత్ (1,914) కరజాడ, మెళియాపుట్టి



బైపోతు పూజిత (29,089) మెళియాపుట్టి



పీస క్యాతాయిని (9,366) చిన్నదూగాం, జలుమూరు



కూటికుప్పల జాహ్నవి (6556), పొందూరు



పెద్దింటి దేవిశ్రీప్రసాద్ (9603) బాణాం, పొందూరు



చోళ్ల తేజశ్రీయ (39,356) లోలుగు, పొందూరు

స్వమిత్వ సర్వే పక్కాగా చేపట్టాలి

సారవకోట: స్వమిత్వ సర్వేను పక్కాగా చేపట్టాలని ఎంపీడీఓ విశ్వేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఈ సర్వేపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామకంఠంలో ఉన్న ఇళ్లు, ఖాళీ స్థలాలు, తదితర వివరాలు నమోదు చేసి సంబంధిత యజమానులకు త్వరలో కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆయా వివరాలు నమోదు చేసుకుని వారికి హక్కు పత్రాలు అందజేయాలన్నారు. తహసీల్దార్ హనుమంతరావు, ఈఓపీఆర్డీ రేణుక, టీఓటీ మహేశ్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని దబ్బపాడు సర్పంచ్ ముద్దాడ మోహిని అన్నారు. గ్రామంలోని జగనన్న లేఅవుట్లలో కేటాయించిన స్థలాలను లబ్ధిదారులకు బుధవారం అప్పగించారు. పలువురు లబ్ధిదారులు పనులను ప్రారంభించారు. పనులు పూర్తిచేసిన స్థాయిల మేరకు బిల్లులు చెల్లించటం జరుగుతుందని సర్పంచ్ వివరించారు. విద్యుత్, తాగునీరు, రోడ్లు వంటివి మౌలిక సౌర్యాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ముద్దాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు బ్యాంకు లింక్ తప్పనిసరి

ఆమదాలవలస రూరల్: మండలంలో రైతు భరోసా పథకం పొందని లబ్ధిదారులు సంబంధిత ఆర్బీకేలో వివరాలను నమోదు చేసుకోవాలని ఏఓ మెట్ట మోహనరావు బుధవారం తెలిపారు. ఈ పథకానికి రైతులు అర్హత పొందిన బ్యాంకు అకౌంట్ నంబర్‌కు ఎన్‌పీసీఐ నమోదు చేసుకోని వారికి డబ్బులు జమకాలేదన్నారు. రైతులు తమ వివరాలను బ్యాంకుల్లో నమోదు చేసుకుంటే రైతు భరోసా పథకం సొమ్ములు వెంటనే జమ అవుతాయన్నారు.

బాలలను పనిలో పెడితే కఠిన చర్యలు

జలుమూరు: హోటళ్లు, వ్యాపార సముదాయాలు, దుకాణాలలో బాలలతో పని చేయిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని లేబరల్ అఫీసర్ జయశంకర్ అన్నారు. చల్లవానిపేటలో పలు డిపార్టమెంట్, ఇతర దుకాణాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. 18 ఏళ్ల లోపు ఉన్నవారిని పనిలోకి పెట్టుకోవద్దన్నారు. ఎస్‌ఐ కేశవరావు, సిబ్బంది జనార్దన్ ఉన్నారు.

సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు



ఉద్యోగులను సన్మానిస్తున్న వైద్యాధికారి శ్రీకాంత్

జలుమూరు: సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని జలుమూరు పీహెచ్‌సీ మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. ఇటీవల బదిలీతోపాటు ఉద్యోగోన్నతులపై వెళ్లిన ఆరోగ్య కార్యకర్తలు సరోజిని, అమలాంబను బుధవారం పీహెచ్‌సీ ఆవరణలో సన్మానించారు. ప్రజలను నేరుగా సేవలు అందించే శాఖ ఆరోగ్యశాఖ అని, ఇందులో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలన్నారు. వైద్యులు చల్ల వంశీకృష్ణ, సీహెచ్‌ఓ పద్మావతి, హెచ్ఎస్ చిన్నరాజులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

పొందూరు: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలుపరిచిన మనసున్న నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. బొడ్డేపల్లి గ్రామంలో జగనన్న మాట.. నాని అన్న బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు గ్రామంలోని మహిళలు, ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు. అత్యంత పారదర్శకంగా పాలన అందిస్తున్న ఏకైన నాయకుడు సీఎం జగన్ అని కొనయాడారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప మానవతావాది అని అన్నారు. పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, సర్పంచ్ బొడ్డేపల్లి శ్రీవల్లి, నాయకులు బొడ్డేపల్లి రమణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట



ఆమదాలవలస రూరల్: తొగరాం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యా కానుక కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ తమ్మినేని వాణీసీతారాం



సారవకోట: బుడితి జెడ్పీ హెచ్ఎస్‌లో కిట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు



బూర్జ: ఓవిపేట ఏపీ మోడల్ స్కూల్‌లో కిట్లు అందజేస్తున్న వైస్ ఎంపీపీ బి.సూర్యారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థుల ర్యాంకులను చూస్తే విద్యా రంగం ఎంత అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చన్నారు. జగనన్న విద్యా కానుకతో విద్యార్థుల చదువుకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు.



నరసన్నపేట: రెడ్డికిపేటలో కిట్లు పంపిణీ చేస్తున్న గొట్టిపల్లి సర్పంచ్ అవ్వ రవీంద్రనాథ్

– సాక్షి నెట్‌వర్క్

ఆటపాటలతో విద్యాబోధన



సరుబుజ్జిలి: ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు



జలుమూరు: హరిక్రిష్ణమ్మపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు

సరుబుజ్జిలి: అంగన్‌వాడీ చిన్నారులకు ఆటపాటలు ద్వారా విద్యాబోధన సాగాలని రావివలస సర్పంచ్ వండాన కృష్ణ అన్నారు. జన్‌భాగీదరి కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జానకి, కార్యకర్త శాంతి పాల్గొన్నారు.

జలుమూరు: బాల్య దశ ప్రేరణలే వ్యక్తి వికాసానికి తోడ్పడతాయని, ప్రాథమిక స్థాయిలో చిన్నారులకు వారి తల్లిదండ్రులు విద్య, ఆటలపై ఆసక్తి కల్పించాలని స్త్రీ సంక్షేమ శాఖ పర్యవేక్షకులు డి.సుజాత, ఎల్.మనోహరి అన్నారు. హరిక్రిష్ణమ్మపేట, కత్తెరివానిపేట గ్రామాల్లో జన్ భాగీదరి కార్యక్రమం బుధవారం నిర్వహించి చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



బ్రీత్ అనలైజర్‌తో పరీక్షిస్తున్న ఎస్‌ఐ అప్పారావు

సారవకోట: మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అప్పారావు తెలిపారు. బుధవారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. 8 మంది మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, 17 మంది బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేవారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉపాధి కల్పించాలి



ఆందోళన వ్యక్తం చేస్తున్న కాపుగోపాలపురం గ్రామస్తులు

పాతపట్నం: తమకు ఉపాధి పని కల్పించాలని పాతపట్నం మేజర్ పంచాయతీ కాపుగోపాలపురం గ్రామానికి చెందిన పలువురు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ తమ గ్రామానికి చెందిన కొంతమంది పేర్లు నమోదు చేయలేదని, అందువల్ల తమకు ఉపాధి పనులు లేవన్నారు. పలుసార్లు అధికారులు ఈ విషయం చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఉపాధి కల్పించాలని కోరారు. కనకాల అసిరయ్య, రాజాపు గణేష్, బుగత ఆదిలక్ష్మి, లోట్టి చిన్నారావు, శాంతమ్మ, చిన్నమ్మ, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.